

# విదళితకుసుమము

అజ్ఞానతిమిరమును ధ్వంసము చేయనలెనని రోజంతయు శ్రమపడి అలసిపోయినట్లు అపరాబ్ధిలో మునిగినాడు మిత్రుడు. కాలపురుషునితో దాగుడుమూతలాడుచున్నట్లు అంతవరకు వనితాజనముయొక్క వేణీభరములోను కాటిక కంటిలోను గృహాంతరాళములలోను దాగియున్న అంధకారము తనశీతల హస్తములతో ప్రకృతిని ఆవరించినది. కాలపురుషుడు కినుకచెంది బలవంతాన సాధ్యముకాలేదని కాబోలు చల్లచల్లగా గొంతుకకోదామని తలచి చంద్రాయుధమును ప్రయోగించాడా అన్నట్లు తూర్పున పూర్ణచంద్రు డుదయించినాడు. శాంతమూర్తికి సర్వజనము సహాయము చేస్తామన్నట్టుగా కార్పరేషనువారి విద్యుల్లతలు, నక్షత్రపంక్తులు వెలసినవి. చీకటి శాశ్వతమైనది దానిని నీవేమి చేయగలవని కాబోలు శకుంతల సంతానంబు పరిహాచించువానివలె కలకలారవములు చేయుచున్నవి—మానవుడు అజ్ఞానతిమిరములోనే బయలుదేరును. జ్ఞానము సంపాదించి వెలుతురు చూచుసరికి మృత్యుదేవత నోటవేసుకొనుచున్నది యిదియేకదా ప్రకృతిలక్షణము—

ఆదినం మండువేసంగి, గ్రీష్మచంద్రుడుతిమిరమును నివారింపలేక వెలవెల బోతున్నాడు. జనసమ్మర్దముచేతను ట్రాములు బస్సులు మొదలైనవాహనములచేతను చెన్నపట్టణము మరీ ఉష్ణముగానున్నది. ఆసంధ్యాసమయమున యథాప్రకారము మనస్సు ఉపశాంతికై సముద్రతీరమునకు పోయితిని. పూర్ణచంద్రునిచూచి సముద్రుడు ఉప్పొంగిపోతున్నాడు ప్రాణనాథునిజూచిన సాధ్వివలె. నేను ఆసముద్రతీరమున ప్రకృతిమాత నిర్మించిన పట్టుపరుపు మీద సమీరుని పిల్లతెమ్మెరలతో ఆసుధాకరుని అమృతకరములలో జోకొట్టినట్లుండుట వలన మైమరచి కండ్లుమూసితిని. అట్లు ఎంతసేపుంటినో నాకే తెలియదు. నేను మేలుకొని చూచుసరికి రేడియోధ్వని సద్దణిగినది కారులధ్వనిగూడా పోయినది. వేరుకడలి. బటాణీవాలాలు ఏమైరో! సముద్రతీరమున అక్కడక్కడ ఉన్నారుజనం. నా చెంతను మాత్రము ఒక స్త్రీ చేరి 'నాయనా! ఒక్కకాని డబ్బుయిప్పించు బాబు! తిండిలేక మాడుతున్నాను తండ్రీ' అంటూ నామాతృభాషలో సంబోధించినది. ఆమె చూచుటకు చాలా వికృతాకారముగానున్నది. చిరిగిన చీరతో సంస్కారములేని ఆ తలవెండ్రుకలు నీరులేక బురదతోకూడిన ఆమె ముఖపద్మము, ఆమె ఏదియో గొప్ప కుటుంబినియేనని చెప్పకయే చెప్పుచున్నవి. నిరతము తన దుస్థితిని తలంచుకొని విడచు

అశ్రుధారలచే కడుగబడుటచే కాబోలు ఆమె నేత్రములు తేజోవంతములై వున్నాయి ఆమెలోనున్న గొప్పదనమంతా ఆకళ్ళలోను ఆచూపులలోనే వుంది. నీవు తెలుగుదాని వల్లే వున్నావు నీ దేయూరు అన్నాను' ఆమాటవిని ఆమె ఒక మందహాసముచేసినది. అది కారుమొగుళ్ళలో తొంగి చూచు మెరుగుతీగను మరపించును. 'నాయనా! నాజీవితము విన్నచో నావంటి స్త్రీ జాతికి మీలాంటి యువకులకు కూడా తలవంపులు. ఎందుకు? నాకథ నాదారిని నేనుపోతాను యీపూటకు భోజనంపెట్టించు తండ్రీ' అంది! ఆకోకిలగానముతో ఎందరినో ఆనందసాగరమున ముంచవలసి ఆస్త్రీమూర్తి యిట్లుగుటకు కారణమరయ నాహృదయము ఆతురతపడి ఆమెను తనవృత్తాంతము చెప్పమని ప్రాధేయపడితిని. ఇక నాకోరిక నిరాకరించలేక ఆమె తనదీనచరిత్ర కొందరికైనను తమ జీవితములను మంచిదారిని పెట్టుకొనుటకు పనికి వచ్చునని యీ క్రిందివిధముగా చెప్ప దొడగను——

“నాయనా! మాకాపరస్థలంకొత్తపల్లి మానాన్నగారిపేరు వెంకటావధాని. ఆయన పూర్వాచారపారాయణుడైనను, దేశపరిస్థితుల కనుగుణముగా నడచుకొను ధీమంతుడు పేరుప్రతిష్టలు సంపాదించుకున్నవాడు. మా అన్నగారు రామారావు హూణవిద్య నభ్యసించినాడు. బి.ఏ.బి.యల్ ప్యాసయి రాజమండ్రీలో ప్రాక్టీసు మొదలుపెట్టినాడు.

మాతండ్రిగారు కాలగర్భములో చేరుటచే మాఅమ్మగారు విచారము భరింపలేక పోయింది. మేము యిద్దరము ఆయూరిలో ఉండలేక మాఅన్నగారివద్దకు పోయినాము. మావదినగారు ప్రపంచములోని కొత్తకోడండ్రలాగున కాక నన్ను సోదరిగాను న తల్లిగాను చూచేది. ఆమెకు విద్యాగ అంతగా లేకపోయినను——అనగా ప విద్య——అధ్యాత్మిక జీవనము, మానవ తముయొక్క ఆశయము బాగుగా కొన్న పతివ్రత. ఆమె పూవు నొవ్వ తేటి తేనెకొనునట్లు యితరులయంద చినికొని ఆనందించు వనిత. మా అన్న నాయందుండెడి ప్రేమయేనను యీగి చ్చినదేమో? అయిన నాయందలి వా ముచే నేను ఎట్లునడచినను నన్ను ప మాట అనెడివారుకారు. మా వదిన కూడా అక్కనన్నాదరించెడిది.

సంగీతములో సర్వప్రపంచమును ఊ లూపగల మహాశక్తియిమిడి యున్నది విషసర్పములైనను నాట్యరంగమందలి రాలివలె నృత్యముచేయింపగలది యీ మేకదా! అట్టిసంగీతములో కొంతపాడి సంపాదించితిని. హిందూదేశమున ప్ర గాంచిన వీణాగానమును నేర్చుకొంటి యంతటివారు లేరనిగర్వించితి. గర్వప హాచెడ్డదిగదా! దీనికితోడు హూణవి కూడా కొంతనేర్చుకొంటిని ఎవరకిదాసి కుండా ఉండాలనే భావముపుట్టినది. కా నొకటి తలచినదైవమొకటి తలచును, నాజీవితమే దాసరికమైనది. నా మునకు ముగ్ధులయ్యెడివారు చాలా కా మాంధులైనవారిని మాత్రము పూ వశపర్చుకొనగలదు.

నావివాహమునకై మాఅమ్మగార లావ్యాకులత చెందేవారు మా అన్న మాత్రము సంపన్నుడు విశాలహృదయ మా మేనమామ కుమారుడు కృష్ణ చ్చి చేయవలెనని యుండెడిది. అతడు

స్వరూపి, కామాంధుడు కాదు. ఘ్రాణవిద్య అంతగాలేదు. దరిద్రదావానలములో పడిన పాషాణి. దరిద్రునకు యీప్రపంచమున దారి లేదుకదా? నావంటి కామాంధురాలు ఆమధురమూర్తిని ప్రేమింపలేకపోయినది. పందికి బురద కాని పన్నీరుహితవగునా? కుక్కను పంచభక్ష్య పరమాన్నములతో మేపినను దానికి అశుద్ధముపై ఆశయే అధికమగును. పెద్దపులికి ఎంతమంచి ఆహారమున్నను హరిణము కనబడినచో చంపకుండునా?

ఆశాపాశము చాలాదీర్ఘమైనది. అట్టి పాశమే నన్ను కట్టివేసినది. ధనమున్నచో జగమేలవచ్చునని నాతలంపు. నాదృష్టికి మూవదిన గారి పెత్తండ్రికొడుకు, మోహనరావు నాకు తగినవాడనితోచినది. దానికి మాఅన్నగారికి యిష్టములేకపోయినను మాఅమ్మపోరువల్ల 'సరే' అన్నారు.

మోహముగుడ్డిది. మోహనరావు అట్టే అందగాడుకాడు. తావలచినది రంభయన్నట్లు నాకామదృష్టికి మన్మథుడువలె కనుపించినాడు. అతడు పయోవిషకుంభము వంటివాడు. స్వలాభి. కాముకులకు పైపాలే గాని లోనివిషము తెలియదు. ప్రేమమూర్తులు నిజానిజములు తెలుసుకొనగలరు. మేడిపండువంటి అతని ఆకారమే నన్ను వశపరచుకొన్నది. కాని అతనిహృదయంతా రాళము లోని కల్మషము తెలుసుకొనలేక పోతిని. అతడు రాజమండ్రీకాలేజీలో చదుతూవుండేవాడు మాయింటికి తరచువస్తూ ఉండేవాడు వచ్చినప్పుడల్లా ఏవో పండ్లు కాయలు మిఠాయిలుపట్టుకొనివచ్చి నాకేయిస్తూఉండేవాడు. నాకు యవ్వనము ప్రాప్తించినది. వానిఎదుట తిరుగుటచేత స్త్రీజాతికి సహజ ఆభరణమగు సిగ్గు జారిపోయినది. ఆవస్థువుజారిన తరువాత నాకింక ఆటంకమేమున్నది. అతడు వచ్చుటతోడనే నాలో ఏదోక్రొత్తసోభ బయలువెడలినట్లుండేది. పిచ్చికుక్కలాగ వానిముందు తచ్చాడేదాన్ని. సర్వకాల సర్వావస్థలందు అతనితోనే ఉండాలని తోచేది. నా అంతరాత్మ నన్ను వలదని చెప్పినను నరములు దానినితోసి రాజనేవి. వానిఎదుట వీణవాయించేటప్పటికి కిన్నరులు నృత్యముచేసినట్లు అనిపించేది. మోహనరావు మాటలు వింటూవుంటే నావళ్లునాకు స్వాధీనములో వుండేది కాదు. అతడు తనవాగ్ధోరణిలో ఎవరినైనను వంచింపగలడు. తేనెలొలుకు మాటలలోపడి తేనెలో పడ్డయీగనైతిని. ఆతడునన్ను వివాహము చేసుకొనెననిద ఊరించెడివాడు. యిట్లా జరుగుతూవుండేవి రోజులు.

కాలగర్భములో ఏమియున్నది ఎవరికి తెలుసును? గులాబిపుష్పముయొక్క సౌరభము చూచి యానందింతురు మహాత్ములు. మొగిలిపువ్వు వాసనతోనే సంతసింతురు జ్ఞానులు. సంపెంగ సుగంధములతోనే సౌఖ్యమును పొందుదురు సరసులు. కాని అజ్ఞానులు కామాంధులు వాటి స్పర్శ అనుభవింపగోరి ముల్లుగుచ్చుకొనో, పాముకరచో నశింతురు. ఏది జ్ఞానులకు ప్రేమరూపమో అది అజ్ఞానులకు కామరూపమగును- వివేకవంతులు ప్రకృతిలో కలసియుండియు తామరాకుపై నీటిబిందువతీరున దానిని అంటకుండా వర్తింతురు. కాముకులు కేతకీకుసుమముయొక్క కమ్మతావులకు భ్రమజెంది తేనెయుండునని పోయి పుప్పొడిపై బడ కన్ను గానకనసించు తుమ్మెదతెరంగ య్యెదరుకదా! ప్రేమ శాశ్వతము. కామము పాలపొంగువంటిది.

అది శోభాయమానమగు దినము సంధ్యారాగములు ప్రకృతి లక్ష్మికి; ఒకసోభను

కల్పించుచున్నది. పక్షులు రోజల్లా శ్రమపడి సంపాదించిన ఆహారమును తమపిల్లలకు పెట్టి వాటిని కుశలప్రశ్నలడుగుచున్నవా యనునట్లు మధురగానము చేయుచున్నవి. పూర్వభాగమున శీతకరుడు ప్రజ్వలిల్లుచున్నాడు. కోకిల తన సహపాటిని పిలుచుచున్నది తన విశ్వమోహనగీతముతో, ఆరోజున మాఅన్నగారు వదినగారు సినీమాకుపోయిరి. నాకు ప్రకృతి ప్రోద్బలము చేగలిగిన హృదయ భారమున తలనొప్పిగానుండుటచే నేను రానని చెప్పితిని. అట్టి సంధ్యాసమయమున నామోహనమూర్తి ప్రత్యక్షమైనాడు. నాతలనొప్పి ఏమైనదో నాకే తెలియదు. ఆకలి రుచిఎరుగదు, లేమి దోషమెరుగదు—మాఅమ్మగారు వంటయింట వంటతొందరిలో నున్నారు. మేమిద్దరము మేడా బామీదికి పోయినాము. మా ధైర్యమునకు కాబోలు జారిణిఅయ్యె ఆతార నవ్వుచున్నట్లు మినుకు మినుకు మనుచున్నది. కళాపూర్ణుడగు పూర్ణచంద్రుడు మమ్ములను మదనిబాధకు వప్పజెప్పి సిగ్గుచే మబ్బుచాటుకుపోయినాడో లేక నాకండ్లకు మైకముకమ్మినదో చీకటిపడినట్లు అనిపించినది. మరుక్షణము ఆతని కౌగిలిలోనున్నాను.

* * *

ఏదైనను హద్దుమీరినచో నశింపవలసినదేకదా ? భ్రమరము మకరందముకొరకు ముకుళితమైన కమలముచుట్టును తిరుగును అది ఏనాడు విడచునో ఆనాడు దానిలోని మకరందమును, సోభను క్రోలి తిరిగి చూడనైనను చూడదుకదా? పాంథుడు ఏనీటినైనా తాగును ఆదప్పి తీరినవెనుక ఆనీటిని విమర్శించునుకదా! అది సహజమే. సముద్రము స్వచ్ఛమైన జలములతో తన దరిచేరిన దానినిలోన యిమిడ్చికొని రూపులేకుండా చేయును. కొత్త ఒకవింత పాతఒకరోత! కామికి ప్రేమయుండునా?

వేసంగిశలవులు వచ్చినవి మోహనరావు వాళ్ళఊరు వెళ్లినాడు మళ్ళాకనుపించలేదు. కొన్నిరోజులకు వానిబామ్మకు జబ్బుచేసినదని మోహనరావును పిలచి 'నాయనా! నేను యీలోకమునకు దూరమైపోచున్నాను నీతల్లి పోయినప్పటినుంచి నిన్ను యింతవరకూ పెంచినది నీమేనత్త ఆమెపుత్రికను యీసుశీలను వివాహమాడి నాహృదయ వేదనతీర్చాలి నాయనా! నేనింకబ్రతకను, అని ఏడ్చినదని ఆవద్వతో వానిమనసుకరిగి ఏమూలనో కొంత మినుకు మినుకులాడే నామీది వాంఛనసించిందని ఆమెకడసారి కోర్కెను నిరాకరించలేకపోయినాడని తెలిసినది. తానిదివరకునడచిన నడతఅంతయు కలలోని గాథ అయినది నామీద ప్రేమపూర్తిగా అడవికాచిన వెన్నెలైనది. అవ్వమాటకాదన లేకపోయినాడు సుశీలను వివాహమాడినాడు. నామనోరథమీవిధముగా భగ్నమైనది. బుద్బుద ప్రాయమైన యీయవ్వనమునకు శాశ్వతమైన నా సౌశీల్యమును బలిఇచ్చితిని. హిందూదేశమున ఆచరణములోనున్న మంగళసూత్రముతో కట్టకపోవుటచేతనేకదా నాకీగతి నాసౌశీల్యము నశించినది. యింక ఏమాత్రము మానముకలయువకుడు నన్ను చెట్టబట్టుటకియ్యకొనలేదు. నాజీవితము తాడు తెగిన గాలిపటమువలె చెదరిపోయినది, నా యీప్రవర్తనకు నాబంధుగులే నన్నుత్రోసినారు. విధికూడా నాకుప్రతికూలమైనది. ఆ మాతృమూర్తికూడా కరవైనది. పుష్పము కాని మొక్క కాని యజమానిచే సంరక్షింపబడినచో అందరుదానికి నమస్కరించి పోవువారే అదియే వీధిమీదనో పడినచో ఎవ

చినంతసేపు వారువాసనచూచి విస
ను. తేనిటీగను ఆకర్షించు ఆపుష్పమే
కుయీగలకు నిలయమాను. విద్యా
నుక ఉద్యోగము చేతఘున్నను సౌశీ
సున్నగదా! సౌశీల్యముసున్న అయిన
త శ్రమకూడా ఎందుకు? ఒకకాము
యీస్థితిచూచి తనకు సేవకురాలిగా
న్నాడు. అవినీతిజీవనముచేత నాదేహ
గభూయిష్టమైనది. కునికేనక్కమీద
దులా నాకుగర్భముకూడా ప్రాప్త
ఆకులాసాపురుషుడు నన్నుపురిటికిజన
ప్పటలులోచేర్చి ఏమైనాడో నాకు తెలి
అక్కడనుండి తప్పించుకొనియిట్లు బ
దేరితిని. దరిద్రునిహృదయము పాషాణ
! నాబిడ్డను మిచేతురో? నాపూర్వ
జీవితము తలచుకున్న హృదయము బీటలు వారిచున్నది తండ్రీ! యీదిక్కుమాలిన ఊరులో భిక్షాటనముకన్న దిక్కులేక యిట్లు తిరుగుతున్నా''నన్నది. యిట్లుఆమె కథచెప్పుచుండగా నాకు తెలియకుండానే రెండు వేడి నీటిబొట్లురాలినవి. ఆమె హృదయము మాత్రము రాయిఅయిపోయినందున శాబోలును నిర్విచారురాలైనది. హృదయభారము తగ్గినట్లు ఒకనిట్టూర్పువిడిచినది. జాలివేసి ఆమెను మాయింటికి తీసుకొనివెళ్లి భోజనము పెట్టించితిని రాత్రిఅరుగును మీదపడుకుంది. ఉదయమున నేనుచూచుసరికి ఆమె అచ్చట లేదు. ఎక్కడకేగెనో? తెలియదు.

—ఎ. శేషాచలపతి, బి.ఏ.

---

## అశ్రుకణములు

ఆదరము మీర పెంచుకొన్నాడ నొక్క
మురిపెముల జిల్కుకుసుమ వల్లరిని నేను,
కనలి యెవ్వారు దానిని గాంచినారొ
వాడిపోయెను, ధరణిపై వ్రాలిపోయె.

* * *

కొమ్మలకు రెమ్మలనువైచి కొనలుసాగి
కుసుమములతోడ ముచ్చటల్ గూర్చుననుచు
సంబరము నందితినిగాని సంశయింప
నైతి నీరీతిమాయమౌనంచు తుదిని.

* * *

ఆశలడుగంటె యుత్సాహమంతరించె
కారుచీకట్లు జగమెల్ల గ్రమ్ముకొనియె—
'వగపు'వలదంచు పలుకగాతగదు మీరు,
కన్నవారల కెరుకయీకడుపు తీపు.

—చిరుమామిళ్ళ శివరామకృష్ణప్రసాదు.